


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 08 | సంచిక : 269 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 10 జూన్ 2025 | పేజీలు: 12 | వెల: 2/-



## 'మోదీ 3.0'కు 11 ఏళ్లు

- వికసిత్ భారత్ ఎజెండానే తమ లక్ష్యం
- ఈ ఏడాది పాలనలో ఆపరేషన్ సింధూర్ , వక్ఫ్ సంస్కరణలు, ప్రపంచ దేశాల్లో భారత దేశ ఖ్యాతి పెరిగింది
- ఇటీవలే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించింది
- త్వరలోనే మూడో స్థానానికి చేరుతాం
- ప్రధాని మోదీ సంచలన ట్వీట్

### వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?



- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోంది
- ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోంది



### ఎస్‌జీటీ టీచర్ల బదిలీల ప్రక్రియలో మార్పులు

- టీచర్ల బదిలీలపై కీలక నిర్ణయం తీసుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ఆన్‌లైన్ స్థానంలో మాన్యువల్ కౌన్సెలింగ్‌కు మంత్రి లోకేశ్ ఆమోదం
- టీడీపీ ఎమ్మెల్సీల నుంచి వచ్చిన విజ్ఞప్తికి సానుకూల స్పందన
- ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న మంత్రి
- మాన్యువల్ విధానంలో బదిలీలు జరపాలని అధికారులకు ఆదేశాలు

# ఈ నెలలోనే తల్లికి వందనం

- పపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా
- డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు
- వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయి
- రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయి
- అన్ని నియోజవర్గాల్లో ఎంఎస్‌ఎంఈల ఏర్పాటు
- "టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్.. భవిష్యత్‌లో అదే కీలకం
- భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి
- ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం
- అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు
- విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం



**అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎ స్ఎంఈలు ఏర్పాటు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారం గానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. "టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. - మిగతా3లో

### 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయుగం



- ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### తొక్కిసలాట కేసులో మరో మలుపు..



- కర్ణాటక హైకోర్టుకు ఆర్‌సీబీ
- తమపై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌లను కొట్టివేయాలని కోరాయి.
- తొక్కిసలాటకు దారితీసిన క్రౌడ్ మేనేజ్మెంట్‌లో తమ పాత్ర ఏమీ

### నా మనవళ్లను, మనవరాళ్లను రాజకీయాల్లోకి తెచ్చి

# ముఖ్యమంత్రిని చేస్తా

- ముద్రగడ పద్మనాభం కుటుంబంలో బహిర్గతమైన విభేదాలు
- కూతురు క్రాంతి ఆరోపణలను ఖండించిన ముద్రగడ
- కుమారుడు గిరి వల్లే తను ఆరోగ్యంగా ఉన్నానని వెల్లడి
- గిరి రాజకీయ ఎదుగుదలను కొందరు ఓర్వలేకపోతున్నారని వ్యాఖ్య
- మనవళ్లను కూడా రాజకీయాల్లోకి తెచ్చి ముఖ్యమంత్రిని చేస్తానన్న పద్మనాభం
- ఎన్ని జన్మలెత్తినా కూతురి ఇంటి గడప తొక్కనని స్పష్టం



**అమరావతి**

కాపు ఉద్యమ నేత, వైసీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం కుటుంబంలో నెలకొన్న విభేదాలు తారస్థాయికి చేరాయి. ఆయన కుమార్తె క్రాంతి చేసిన ఆరోపణలపై ముద్రగడ తీవ్రంగా స్పందించారు. ఓ బహిరంగ లేఖ ద్వారా తన ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, కుమారుడు గిరి రాజకీయ భవిష్యత్తుపై కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమార్తె క్రాంతి జనసేన పార్టీలో చేరినప్పటి నుంచి తండ్రీకూతుళ్ల మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. ఇటీవల, తన తండ్రి ముద్రగడ పద్మనాభంను ఆయన కుమారుడు గిరి నిర్బంధించారని, క్యాన్సర్ చికిత్సకు కూడా ఆటంకం కలిగిస్తున్నారని క్రాంతి సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేశారు. తన తండ్రి సంరక్షణ తనకు ఎంతో అవసరమని ఆమె ఆవేదన వ్యక్తం - మిగతా3లో



# యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు

# పోలవరం డి వాల్‌పై ఆ వార్తలు అవాస్తవం

- పోలవరం ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించి పనులు చేస్తుంటే వైకాపా కరపత్రికలో అవాస్తవాలు ప్రచురిస్తున్నారు.
- నాడు నిర్లక్ష్యంతో పోలవరం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశారు.
- ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



# ఈ నెలలోనే తల్లికి వందనం

-మొదటిపేజీ తరువాయి

దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుంది" అని చంద్రబాబు అన్నారు.

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వర్ణాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు.



రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జ్, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధమైనట్లు చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. మరోవైపు జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు.

నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని సూచించారు. 1,307 కి.మీ పొడవైన అత్యంత రద్దీ కలిగిన 18 రహదారుల డీపీఆర్ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన 8,893 కి.మీ.పొడవైన 242 రహదారుల ఫ్రీ విజబిలిటీ అధ్యయనాన్ని రెండు విడతల్లో చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం సూచనల మేరకు అదనంగా యలమంచిలి - గాజువాక, గాజులమండ్యం - శ్రీసిటీ రహదారుల్ని కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి జరుగనుంది.

# నాలుగేళ్ల ముందే అలెర్ట్...
# బ్యాడ్ నేమ్ తెచ్చుకుంటున్న ఎమ్మెల్యేలపై గురి

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు నాలుగేళ్లకు ముందే అలెర్ట్ అయినట్లు కనిపిస్తుంది. ఎమ్మెల్యేల పనితీరును గమనించకపోతే అసలుకే ఎసరు వస్తుందని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. గత ఎన్నికల్లో కూటమి హవాలో 164 స్థానాల్లో సూపర్ డూపర్ విక్టరీ సాధించినప్పటికీ గత ఏడాదిగా కూటమి పార్టీల నేతల మధ్య సయోధ్య లేకపోవడంతో, కిందిస్థాయిలో ఆశావహులు ఎక్కువగా ఉండటంతో పాటు విభేదాలు మరింతగా ముదిరి వీధిన పడుతుండటంతో మూడు పార్టీలకు తలనొప్పిగా తయారయింది. అన్ని చోట్ల ఆధిపత్య పోరు కనిపిస్తుంది. ఇక ఎమ్మెల్యేల పనితీరు కూడా అంత ఆశాజనకంగా లేదని అందుతున్న నివేదికలను బట్టి తెలుస్తోంది ప్రధానంగా ఈసారి ఎన్నికల్లో అత్యధికంగా 88 మంది వరకూ మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలతోనే సమస్య తలెత్తుతోంది. సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్నచోట్ల ఈ సమస్య పెద్దగా కనిపించడం లేదు. వారిపై పెద్దగా ఆరోపణలు కూడా రావడం లేదు. ఎందుకంటే వారి అనుభవంతో అనేక విషయాలను బయటకు రాకుండానే సహజంగా జాగ్రత్త పడుతున్నారు. కానీ కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు మాత్రం నేరుగా రంగంలోకి దిగి బ్యాడ్ నేమ్ ను కొని తెచ్చుకుంటున్నారు. ఇసుక తరలింపు, మద్యం షాపుల వేలంపాటలు, బార్లను కొనసాగించడం, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో తలదూర్చడం వంటి విషయాల్లో కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేల పేర్లు జనం నోళ్లతో నానుతున్నాయి.. ఒకవైపు సంక్షేమ పథకాలు అందలేదని జనంలో అసంతృప్తి ఉన్న నేపథ్యంలో మరొకవైపు అవినీతిని ఎమ్మెల్యేలే దగ్గరుండి ప్రోత్సహిస్తుండటం కూడా ప్రజల్లో పలచనకు కారణమయింది. ఇలాగే ఉపేక్షిస్తే వచ్చే ఎన్నికల్లో దారుణమైన ఫలితాలు చూడాల్సి వస్తుందని చంద్రబాబు తన అనుభవంతో ముందే గుర్తించారు. తాము పరిపాలనలో ఎన్ని సంస్కరణలు, ఎన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ స్థానికంగా ఉండే ఎమ్మెల్యేలు సక్రమంగా లేకపోతే అసలుకే మోసం వస్తుందని భావించిన చంద్రబాబు నాయుడు నాలుగేళ్ల ముందే అప్రమత్తమయ్యారు. అందుకే ఎమ్మెల్యేలను గాడిలో పెట్టేందుకు తన వంతుగా ఆయన ప్రయత్నాలను ప్రారంబిస్తున్నట్లు కనపడుతుంది. ఇందులో భాగంగానే చంద్రబాబు నాయుడు మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు , కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి.. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది తన ఆలోచన అని నేరుగా చెప్పేశారు. ప్రజలు అన్నీ గమనిస్తారని, జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఇబ్బందులు పడతారని చంద్రబాబు గట్టిగానే హెచ్చరించినట్లు తెలిసింది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు,



నివేదికలు తెప్పించుకునేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు. అంతేకాదు తాను మంచి చేస్తే అభినందిస్తానని, తప్పు చేస్తే దూరం పెడతానని కూడా చెప్పారు. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహించేందుకు కూడా చంద్రబాబు సిద్ధమవుతుండటం చూస్తుంటే కూటమికి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని చంద్రబాబుకు కూడా అర్థమయినట్లే కనిపిస్తుంది.

తలనొప్పిగా మారిన సవిత

మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు. అదృష్టం బాగుండి చంద్రబాబు కేబినెట్ లో మంత్రి అయి కూర్చున్నారు. దీంతో మంత్రి సవితకు ఏమీ అర్థం కావడం లేదు. కనీసం అధికారులను గౌరవించడం కూడా తెలయకుండా మంత్రులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఫస్ట్ టైమ్ గా ఎన్నికై అదేదో తమ వల్లనే గెలిచామన్న భావనలో విర్రవీగుతుండటంతోనే ఈ సమస్య తలెత్తుతుంది. మంత్రులలో కొందరు అందులోనూ తొలిసారి మంత్రి అయిన వారు చంద్రబాబు నాయుడుతో పాటు పార్టీకి కూడా తలనొప్పులుగా మారుతున్నారు. గతంలో కడప జిల్లాకు చెందిన మంత్రి మడింపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి పోలీసు అధికారిపైనే జులుం ప్రదర్శించారు. దీంతో చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఆ దెబ్బకు మడింపల్లి రాంప్రసాద్ రెడ్డితో పాటు ఆయన సతీమణి కూడా క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. మంత్రులు అప్పనంగా వచ్చిన పదవులను అనుభవించడంలో తమ దర్పాన్ని ప్రదర్శించడానికే ఇలా చేస్తున్నారా? లేక అతి విశ్వాసంతో ఈ పనులు చేస్తున్నారా? అన్నది తేలకుండా ఉంది. అయితే వీరి వ్యవహార శైలి మాత్రం మొత్తం కూటమి ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. ఎవరిని కట్టడి చేయలేని పరిస్థితి. తమకు అప్పగించిన శాఖల్లో పట్టు పెంచుకుని, ప్రజలకు సేవలందించాల్సిన అమాత్యులు అనవసర వివాదాల్లో కూరుకుని కూటమిని ఇబ్బందులు పాలు చేస్తున్నారు. ఎన్ని సార్లు చెప్పినా వీరి పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదు. తాజాగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కూడా చంద్రబాబు సర్కార్ కు తలనొప్పులు తెచ్చేలా వ్యవహరించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. పెనుకొండ టిక్కెట్ తెచ్చుకోవడమే అదృష్టం. ఆపైన ఎమ్మెల్యే కావడం మరొక లక్కు. అదీ చాలక ఏకంగా మంత్రి పదవి వరించింది. అణిగి మణిగి ఉండాల్సిన మంత్రి సవిత మాత్రం రెచ్చిపోతున్నారు. అదీ అధికారులపైన మంత్రి సవిత దురుసు ప్రవర్తన సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పెనుకొండ తహశీల్దార్ శ్రీధర్ ఇచ్చిన బోకేను మంత్రి సవిత విసిరేసిన వీడియో వైరల్ గా మారింది. సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ సమక్షంలో ఘటన జరిగింది. ఈ నెల ఒకటో తేదీన రేషన్ బియ్యం పంపిణీ సందర్భంగా ఈ ఘటన జరగడంతో మంత్రి సవిత తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## పంటి కింద నలుసుగా వర్మ..

**కాకినాడ :** పిఠాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేనల మధ్య విభేదాలు రోజురోజుకు ముదురుతున్నాయి. అక్కడ టీడీపీ నేతలకు, జనసేన నేతలకు మధ్య పొసగడం లేదు. పవన్ కల్యాణ్ మాజీ ఎమ్మెల్యే వర్మ కు ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ అక్కడ ఉన్న జనసేన ఇన్ ఛార్జులతో పాటు కార్యకర్తలు టీడీపీ నేతలు లెక్క చేయడం లేదు. కనీసం ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా ఆహ్వానాలు ఉండటం లేదు. దీంతో జనసేన నేతల పర్యటనల్లో టీడీపీ నేతలు జై వర్మ.. జై జై టీడీపీ అన్న నినాదాలు పెద్దయెత్తున వినిపిస్తున్నాయి. నాగబాబు పర్యటించినప్పుడు కూడా ఇవే నినాదాలు వినిపించాయి. అయితే జనసేన లోకల్ లీడర్స్ మాత్రం పట్టించుకోవడం లేదు. మరొకవైపు మాజీ ఎమ్మెల్యే వర్మ కూడా ఇక లాభం లేదనుకున్నాడో ఏమో రివర్స్ అటాక్ కు రెడీ అయినట్లు కనపడుతుంది. ఇటు కూటమి ధర్మానికి తూట్లు పడకుండానే, జనసేన నేతలను ఇరుకునపడేలా ఆయన చేస్తున్న కామెంట్స్ వైరల్ గా మారుతున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలో ఇసుక దోపిడీ కొనసాగుతుందని తెలిపారు. ఇసుక మాఫియా పిఠాపురం నియోజకవర్గంలో రాజ్యమేలుతుందని, రాత్రి వేళ రెండు వందల లారీల ఇసుకను తరలిస్తున్నారని కూడా వర్మ వ్యాఖ్యానించడం విశేషం. పోలీసులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని, పోలీసులకు కూడా భారీగానే ముడుపులు ముడుతున్నట్లు అనిపిస్తుందని వర్మ అనడం మరింత ఇబ్బంది పెట్టేలా ఉంది ఉప ముఖ్యమంత్రిగా అందరికీ ఆదర్శంగా ఉందామనుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని మిత్ర పక్షానికి చెందిన నాయకుడు విమర్శలు చేస్తుంటే పవన్ పరువు పోవడమే కాకుండా, పిఠాపురంలో ఏదో జరుగుతుందని అందరకీ అర్థమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమంలో కూడా వర్మకు టీడీపీ నాయకత్వం ప్రాధాన్యత ఇవ్వడం కనిపించింది. దీంతో మహానాడు తర్వాత ఈ వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే పవన్ కల్యాణ్ పేరు ప్రస్తావించకపోయినా, ఆయన ఇమేజ్ ను డ్యామేజీ చేయాలన్న భావన వర్మలో ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వర్మ మామూలుగా చేసిన వ్యాఖ్యలుగా దీనిని చూడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వర్మ సీనియర్ నేత. ఆయన ఏం మాట్లాడితే దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో అందరికీ తెలుస్తుంది. కానీ గతంలో నాగబాబు జనసేన

## పోలవరం డి వాల్‌పై ఆ వార్తలు అవాస్తవం

రాజమహేంద్రవరం: పోలవరం ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించి పనులు చేస్తుంటే వైకాపా కరపత్రికలో అబద్ధాలు ప్రచురిస్తున్నారంటూ ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. నాడు నిర్లక్ష్యంతో పోలవరం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు. రాజమహేంద్రవరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలవరంలో జరుగుతున్న పనుల్లో పురోగతిని వివరించారు. ఇప్పటికే అంతర్జాతీయ నిపుణులు 4 సార్లు పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారని చెప్పారు.

"పోలవరం డయాఫ్రం వాల్ (డి వాల్) మందం తగ్గించి నిర్మిస్తున్నారంటూ సాక్షిలో రాసిన రాతలు అవాస్తవం. 100 మీటర్ల లోతులో నిర్మించేటప్పుడు కొద్దిగా వ్యత్యాసం ఉంటుంది. ఇది డిజైన్‌లో కూడా అనుమతి ఇచ్చిందే. ఏ ప్యానల్ అయినా 1.5 మీటర్ల మందంతోనే ఉంటుంది. డిజైన్‌కు విరుద్ధంగా ఉందంటూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఉష్ణోగ్రత విషయంలోనూ ఐఐటీ తిరుపతి సూచనలను పాటిస్తున్నాం. 2022, 2023లో మేఘాకు ఇచ్చిన ధరల ప్రకారమే పనులు చేయడానికి అనుమతి ఇచ్చాం. గతంలో జగన్ చేసిన తప్పిదం మేం చేయకూడదనే, పనుల్లో జాప్యం జరగకూడదనే మేఘాకే డి వాల్ పనులు అప్పగించాం. పూర్తకాదనుకున్న ప్రాజెక్టు పూర్తవుతుందనే వైకాపా నేతలు అక్కసు వెల్లగక్కుతున్నారు" అని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు.

## యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు

**హైదరాబాద్:** సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో ఆయన్ను అరెస్టు చేశారు. హైదరాబాద్ జర్నలిస్టు కాలనీలోని ఆయన ఇంటికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ఏపీకి తీసుకువెళ్తున్నారు. కొమ్మినేనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సాక్షి టీవీ ఛానెల్‌లో చర్చ సందర్భంగా అసభ్య వ్యాఖ్యల అంశంలో రాజధాని రైతులు, మహిళలు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అమరావతిలో ఉన్న తాడికొండ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలోని దళిత మహిళలను అవమానించారన్న ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద కేసు నమోదైనట్లు తెలుస్తోంది. కొమ్మినేనితోపాటు జర్నలిస్ట్ కృష్ణంరాజు, సాక్షి యాజమాన్యంపైనా కేసు నమోదు చేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో విజయవాడ అయోధ్యనగర్ కాలనీలోని ఇంటికి తాళం వేసి కృష్ణం రాజు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన్ను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు.

## ఎస్‌జీటీ టీచర్ల బదిలీల ప్రక్రియలో మార్పులు

రాష్ట్రంలోని సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జీటీ) బదిలీల ప్రక్రియలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఈ బదిలీల కోసం ఇప్పటివరకు అనుసరిస్తున్న ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విధానానికి బదులుగా, మాన్యువల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు గత కొంతకాలంగా ఎస్‌జీటీ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఆన్‌లైన్‌లో జరుగుతుండగా, దీనివల్ల ఉపాధ్యాయులు పలు సాంకేతిక, ఇతరత్రా సమస్యలు ఎదుర్కొంటున్నారని పలు ఉపాధ్యాయ సంఘాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. మాన్యువల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహిస్తే పారదర్శకత ఉంటుందని, తమకు న్యాయం జరుగుతుందని వారు విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు కూడా మంత్రి నారా లోకేశ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్ విధానంలోని లోపాలను వివరిస్తూ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాన్యువల్ కౌన్సెలింగ్‌కు అనుమతించాలని వారు కోరారు. ఉపాధ్యాయ సంఘాలు మరియు ఎమ్మెల్సీల నుంచి వచ్చిన అభ్యర్థనలను, ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను సమగ్రంగా పరిశీలించిన మంత్రి లోకేశ్, ఎస్‌జీటీల బదిలీలను మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారానే చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ఉపాధ్యాయ వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదలయ్యే అవకాశం ఉంది.

## నా మనవళ్లను, మనవరాళ్లను
## రాజకీయాల్లోకి తెచ్చి ముఖ్యమంత్రిని చేస్తా

-మొదటిపేజీ తరువాయి

చేశారు. ఈ ఆరోపణలపై ముద్రగడ పద్మనాభం తీవ్రంగా స్పందించారు. కుమార్తె పేరును కూడా ప్రస్తావించడానికి ఇష్టపడని ఆయన, ఓ బహిరంగ లేఖ విడుదల చేశారు. అందులో, తన కుమార్తె చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని కొట్టిపారేశారు. "ఒక కుటుంబం నా కుటుంబంపై కుట్రలు పన్నుతోంది" అని ఆయన మండిపడ్డారు. తన చిన్న కుమారుడు గిరి వల్లే తాను ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నానని, అతని సంరక్షణలోనే ఉన్నానని స్పష్టం చేశారు. "మా అబ్బాయి గిరి ఎదుగుదల గురించి నిత్యం ఏడుస్తూనే ఉంటున్నారు. ఓర్వలేకపోతున్నారు, రగిలిపోతున్నారు. వాళ్లకు వచ్చే పోయే కాలం ఏంటో తెలియదు. నా కొడుకు రాజకీయంగా పైకి వస్తే తప్పేంటి? మేమేమైనా వారిని డబ్బులు అడిగామా? వారి సాయం కోరామా? ఏమీ లేదే, వాళ్లకు సంబంధం ఏంటి?" అని ముద్రగడ ప్రశ్నించారు. కొందరు తన కుమారుడి రాజకీయ ఎదుగుదలను చూసి తట్టుకోలేకపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా, "నా మనవళ్లను, మనవరాళ్లను కూడా రాజకీయాల్లోకి దింపుతాను. వాళ్లను ముఖ్యమంత్రి స్థాయికి తీసుకెళతాను" అని ముద్రగడ సంచలన ప్రకటన చేశారు. తన కుమారుడికి, వియ్యంకుడికి, తనకు మధ్య విభేదాలు సృష్టించాలనే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. "నా కొడుక్కి నాకు మనస్పర్థలు పెంచి దూరం చేస్తే, వాళ్ల గడప తొక్కుతానని అనుకుంటున్నారు. ఈ జన్మకే కాదు, ఎన్ని జన్మలెత్తినా వాళ్ల గుమ్మం ఎక్కను" అని ఆయన తీవ్ర స్వరంతో తేల్చిచెప్పారు.

## ఆ సేవలు బంద్...

**విజయవాడ :** ఏపీ సచివాలయాల్లో సేవలు బంద్.. కారణం అదే!

ఏపీ ప్రభుత్వం ప్రజలకు కీలక సమాచారం ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేయడం హాట్ టాపిక్ గా మారింది. జూన్ 10 మంగళవారం రాత్రి వరకు సేవలను నిలిపివేయనున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ శివప్రసాద్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. అయితే సాంకేతిక అంశాలతోనే ఈ సేవలకు అంతరాయం కలుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే దీనిపై పెద్ద ఎత్తున సచివాలయ ఉద్యోగులు ప్రచారం చేస్తున్నారు. సేవలు నిలిచిపోతాయని ముందుగానే ప్రజలకు సూచించారు. అయితే ఇది ఒక హాట్ టాపిక్ అవుతోంది. ప్రస్తుతం రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ సాగుతోంది. ఇంకోవైపు విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులకు ధృవపత్రాలు అవసరం అవుతాయి. ఇటువంటి సమయంలో ఆన్లైన్ సేవలు నిలిపివేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఏపీ సేవా పోర్టల్ ను మైక్రోసాఫ్ట్ క్లౌడ్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ డేటా సెంటర్కు మై గ్రేట్ అవుతోంది. ఈ డేటా మార్పిడి ప్రక్రియ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలు, మీసేవ కేంద్రాల్లో కొన్ని ముఖ్యమైన ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉండకపోవచ్చు అని అధికారులు ముందుగానే వెల్లడించారు. ముఖ్యంగా తాత్కాలికంగా నిలిచే ముఖ్యమైన సేవలపై స్పష్టతనిచ్చారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం, సమగ్ర ధ్రువీకరణ పత్రం, భూమి మ్యూటేషన్లు, ఇళ్ల స్థలాల దరఖాస్తులు, వృద్ధాప్య ధ్రువీకరణ పత్రం, వివాహ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు సంబంధిత సేవలు, రెవెన్యూ సేవలు, వాటర్ ట్యాక్స్, ప్రాపర్టీ టాక్స్ పేమెంట్లు, పట్టణ పరిపాలన శాఖ సేవలు, మత్స్య శాఖ సేవలు నిలిపి వేస్తున్నట్లు చెప్పింది. అయితే ఈ ధ్రువీకరణ పత్రాల కోసం సచివాలయాలకు వెళ్తున్న వారికి నిరాశ ఎదురవుతోంది. అయితే ఇది తప్పకుండా చేయాల్సిన మార్పు అని? మంగళవారం రాత్రి నుంచి యధాతథంగా సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఈ ఆన్లైన్ మార్పుల ప్రభావం అన్ని ప్రభుత్వ సేవలపై ఉండదని కూడా అధికారులు చెబుతున్నారు. ఆధార్ అప్డేట్స్ బ్యాంకు సేవలు, పలు కేంద్ర ప్రభుత్వం స్కీములు, నాన్ రెవెన్యూ ఆధారిత సేవలు వంటి కొన్ని సేవలు మీ సేవ కేంద్రాల్లో యధావిధిగా అందుబాటులోకి ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసర పనుల కోసం ముందుగానే అవసరమైన ధ్రువీకరణ పత్రాలు లేదా అప్లికేషన్లు చేసుకోవాలని సూచిస్తున్నారు. అంతరాయం ముగిసిన వెంటనే సేవలు మళ్లీ పూర్వస్థితికి తీసుకొస్తామని చెప్పుకొస్తున్నారు. మొత్తానికి అయితే సచివాలయాల సేవలకు అంతరాయం కలుగుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 10 జూన్ 2025

www.viswamvoice.com




## “సాక్షి డిబేట్‌లో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు

# బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి డిమాండ్





**కొత్తపేట జూన్ 9. విశ్వం వాయిస్ న్యూస్.** అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం తెలుగు మహిళా విభాగం మరియు తెలుగు యువత ఆధ్వర్యంలో అమలాపురం సాక్షి కార్యాలయం నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సాక్షి ఛానెల్ డిబేట్‌లో అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులు వి.వి.ఆర్. కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు, అలాగే సాక్షి ఛానల్ అధినేత్రి భారతి రెడ్డి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మీడియాతో మాట్లాడుతూ అమరావతిని దేవతల నివాసంగా భావించి, భూములు సమర్పించి రాష్ట్ర అభివృద్ధికి నాంది పలికిన మహిళల పట్ల ఈ విధమైన వ్యాఖ్యలు బాధాకరం. జగన్ డైరెక్షన్‌లోనే ఈ దుష్ప్రచారాలు



జరుగుతున్నాయని అనిపిస్తోంది” అని ఆవేదన వ్యక్తం చేశారు.“తెలుగు మహిళలను అవమానించేలా ప్రసారం చేసిన సాక్షి ఛానల్ ను రద్దు చేసి,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఇది కేవలం రాజకీయ కుట్ర కాదు, ఇది ప్రతి మహిళా గౌరవాన్ని దెబ్బతీసే చర్య” అని అన్నారు.

తెలుగు యువత ప్రతినిధులు, కార్యకర్తలు, తెలుగు మహిళల నాయకులు పెద్దఎత్తున పాల్గొని నిరసన తెలియజేశారు.ప్రధానంగా డిమాండ్ చేసిన అంశాలు అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులపై కఠినమైన చట్టపరమైన చర్యలు. మహిళలపై జరిగిన దూషణను తీవ్రంగా విచారించి న్యాయం చేయాలి.సాక్షి ఛానల్ ప్రసార హక్కులను సమీక్షించాలి.మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వ తక్షణ స్పందన అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అధికారి జయలక్ష్మి, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు, మహిళలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనారు.

## రాజ్యానికి అధికారికంగా చత్రపతి పట్టాభిషేకం చేయబడ్డారు





**కొత్తపేట జూన్ 9. విశ్వం వాయిస్ న్యూస్:** చత్రపతి శివాజీ పట్టాభిషేకం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొత్తపేట పాలాటి మాధవస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరు సత్యానందం విచ్చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సత్యానందం మాట్లాడుతూ తెలుగు సంవత్సరం హిందూ నెల జేష్ట శుద్ధ త్రయోదశి నాడు చత్రపతి శివాజీ పట్టాభిషేకం జరిగిందని ఆ సందర్భంగా హిందూ సామ్రాజ్య దివాస్ జరుపుకుంటారని ఆయన తెలిపారు 27 ఏళ్ల పాటు యుద్ధాల్లో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సవిశాల మరాఠా సామ్రాజ్యం నెలకొల్పిన చత్రపతి శివాజీ ఒక భారతీయ పాలకుడు మరియు బోంస్లేచ రాజవంశం సభ్యుడు తన సొంత స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచుకొని మరాఠా సామ్రాజ్యానికి నాంది పలికి రాజ్యానికి అధికారికంగా చత్రపతి పట్టాభిషేకం చేయబడ్డారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంజనేయులు ఆర్ ఎస్ ఎస్ కొత్తపేట ఖండప్రముఖ్, సంపత్తి కనకేశ్వర్రావు . తదితరులు పాల్గొన్నారు.

## 11 కోట్ల రూపాయలతో వానపల్లి లో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి

**కొత్తపేట జూన్ 9. విశ్వం వాయిస్ న్యూస్.** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుంది ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో మొట్ట మొదటి సారిగా చంద్రబాబు వానపల్లి స్వర్ణ గ్రామం సభను శ్రీ పల్లాలమ్మ వారి దేవస్థానం దగ్గర సభ పెట్టడం జరిగింది. చంద్రబాబు కి లోకేష్ కి పవన్ కళ్యాణ్ కి తెలియజేసేదేంటంటే ఏదైతే దేవస్థానం దగ్గర మొట్టమొదటి సభ పెట్టారో ఆ దేవస్థానంలో పనిచేస్తున్నటువంటి ఆసాధులు పల్లం రాజు ని దేవాలయం నుంచి పంపించేటటువంటి కుట్ర చేస్తా ఉన్నారు అమ్మవారికి సేవ చేసుకుంటూ బ్రతుకుతున్నటువంటి పల్లం రాజుకి దారి చూపించాల్సింది పోయి 50 వేల రూపాయలు ఇస్తాము దేవాలయానికి రావద్దు అని పెద్దలుగా ఎవరినైతే నియమించారో వారు చెప్తా ఉన్నారు. మరి ఈయన 50 వేల రూపాయలు ఇచ్చి పంపించేసి తర్వాత వచ్చేటటువంటి డబ్బులు ఎవరి జేబులో వేసుకుందామని ఇతని పంపించేస్తున్నారో చెప్పాల్సిందిగా కోరుతున్నాం. వానపల్లి స్వర్ణ గ్రామం అని చెప్పి 11 కోట్ల రూపాయలు చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగింది 11 కోట్ల రూపాయలతో వానపల్లిలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని కూడా కోరుతున్నాం. వేసినటువంటి నాలుగు సిమెంట్ రోడ్లు ఏవైతే ఉన్నాయో అవన్నీ ఏమైనా బంగారు పూతతో వేసి 11 కోట్ల రూపాయలు ఖర్చు చేశారాని అడుగుతున్నాం. అమ్మవారి దేవస్థానానికి కోటి రూపాయలు తిరుపతి దైవం వెంకన్న స్వామి వారి ఆలయం నిర్మించడానికి కోటి రూపాయలు గ్రాంట్ ని నేమాని భాస్కర రామం మాజీ శాసనసభ్యులు జగ్గి రెడ్డి తీసుకురావడం జరిగింది. అమ్మవారి మీద ఉన్న భక్తితో జగ్గి రెడ్డి 2లక్షలు,కామిశెట్టి అమ్మన్న 1లక్ష,సీనియర్



నాయకులు ముసునూరి వేంకటేశ్వరరావు 1లక్ష విరాళంగా ఇచ్చి పనులు ప్రారంభించారు.గ్రామస్తుడైన నేమాని భాస్కర రామం కి అమ్మవారి తీర్థ మహోత్సవాల కబురు చెప్పకపోవడం ఎంత హేయమైన చర్య దేవస్థానం ఈవో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాం. దేవస్థానం ఈవో ,పంచాయతీ ఈవో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఇక్కడ పరిపాలన చేస్తామంటే మేము మా పుస్తకాల్లో మీ పేర్లు రాసుకోవాల్సి వస్తుంది అని కూడా తెలియచేస్తున్నాము. పంచాయతీకి సంబంధించినటువంటి రెండు చెత్త ట్రాక్టర్లో ఒక ట్రాక్టర్ని వాటర్ ట్యాంకర్ గా తయారుచేసి కాంట్రాక్ట్ వర్కులకు వాడుకుంటూ ఉన్నారనేది వానపల్లిలో ప్రజలకు తెలిసినటువంటి విషయం మరి ఈ విషయం సెక్రటరీ ని అడిగితే స్పందన కరువు. అయితే ఆ ట్యాంకర్ కి ఎంత డబ్బులు కట్టించుకున్నారు ఆ డబ్బులు వేటికి ఉపయోగించారనేది కూడా గ్రామానికి తెలియాల్సినటువంటి అవసరం ఉంది. ఉద్యోగాలు చేసుకునేటువంటి పశువుల డాక్టర్లను లేకపోతే కరెంట్ ఆఫీసర్లను ఇక్కడి నుంచి బెదిరించి పంపించేటటువంటి కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. అమ్మవారి సాక్షిగా చంద్రబాబునాయుడు 11 కోట్ల రూ గ్రాంట్ ఇచ్చారా లేదా అమ్మవారి సాక్షిగా అబద్ధం చెప్పారా ఇస్తే ఇచ్చిన 11 కోట్ల రూపాయలు ఏం చేశారు. ప్రభుత్వ అధికారులు వారి పని వారు చేసుకుంటూ పోతే వారు అంతు చూస్తానని చెప్పి వారిని బెదిరించడం ఎంతవరకు సమంజసం. వానపల్లి గ్రామంలో ఏ రోడ్ లో చూసిన విచ్చలవిడిగా మట్టి తోలకాలు జరుగుతున్నాయి. సూపర్ సిక్స్ లేదు కక్ష సాధింపులు కేసులు మాత్రం ఉన్నాయి. అని తెలియజేశారు.

## రావులపాలెంలో యోగాంధ్ర ర్యాలీ






**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల క్రేంద్రమైన రావులపాలెంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఆ గ్రామ సర్పంచ్ తాడేపల్లి నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీలో పార్టీలకతీతంగా నాయకులు అలాగే అధికారులు, గ్రామస్తులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగా ఆరోగ్యానికి ఎంత అవసరమా తెలియజేసే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఎంపీడీవో ఇ. మహేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ యోగా యొక్క ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేసినందుకు ప్రభుత్వం నెల రోజుల పాటు కార్యక్రమాలు రూపొందించిందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడే ఈ యోగా పై ప్రజల్లో చైతన్య తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందువల్ల పాలకులు, ప్రజలు యోగా యొక్క ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి కృషి చేయాలని సూచించారు.ఈ ర్యాలీలో జడ్పిటిసి కుడిపూడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో జి. కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఎల్. దుర్గా ప్రసాద్, కూటమి నాయకులు చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభి రామయ్య, అంబటి కిషోర్, తమలంపూడి రామకృష్ణారెడ్డి, కోట రమణీదుర్గ తదితర నాయకులు, గ్రామపంచాయతీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధానిపై తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమరావతి రాజధానిపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలంటూ అమలాపురం సాక్షి కార్యాలయం ఎదుట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా టిడిపి అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి , తెలుగు యువత అధ్యక్షులు సతీష్ రాజు , మాజీ జెడ్ పి టి సి అధికారి జయవెంకటలక్ష్మి , మాకిరెడ్డి పూర్ణిమ , గెల్లా మీనాకుమారి ,జనసేన వీరమహిళ నాగ మానస , బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలకమర్తి కస్తూరి , మాడ మాధవి జనసేన వీర మహిళలు, బిజెపి మహిళలు తెలుగు మహిళలు, తెలుగు యువత కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు రాయితీతో అందిస్తున్న పవర్ టిల్లర్స్ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**కపిలేశ్వరపురం మండలం... విశ్వం వాయిస్... రిపోర్టర్ అన్సారీ...** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న పవర్ టిల్లర్లు ను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సోమవారం కపిలేశ్వరపురం మండల రైతులకు పంపిణీ చేశారు. కపిలేశ్వరపురం ఎంపిడిఓ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంకు ఎమ్మెల్యే వేగుళ్ళ ముఖ్య అతిథిగా పాల్గొని కపిలేశ్వరపురం మండలంకు సంబంధించి రెండవ విడత గా మంజూరు అయిన 17 పవర్ టిల్లర్లు ను రైతులకు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ యూనిట్ విలువ రూ.39.00 లక్షలకు గాను ప్రభుత్వం రూ.17.00 లక్షలు సబ్సిడి అందిస్తుందన్నారు. రైతులు శ్రమను తగ్గించుకుని దిగుబడులు పెంచుకొనుటకు ఈ యంత్ర పరికరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అందువలన రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచేలా వ్యవసాయంలో ఉపయోగించే యంత్ర పరికరాలను రాయితీపై అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి పుత్సల శ్రీను, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు బలవరెడ్డి సత్తిబాబు, కూళ్ళ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు మేకా శివ ప్రసాద్, కాలేరు సర్పంచ్ శ్రీమతి దాయం కావేరి, కపిలేశ్వరపురం సర్పంచ్ సాక శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితర్లు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆధార్ నమోదు శిబిరాలు... కమీషనర్ టివి రంగారావు...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్... రిపోర్టర్ అన్సారీ...**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండపేట పురపాలక సంఘ పరిధిలో ఈ నెల 10 వ తేది మంగళవారం నుండి 13 వరకు, 24 నుండి 27 తేదీ వరకు ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు.పట్టణ ప్రజలందరూ ప్రత్యేక ఆధార్ క్యాంపు లో 0-6 సంవత్సరాల మధ్య వయసు గల చిన్నారులకు బాల అధార్ 5-15 సంవత్సరాల వయసు దాటిన చిన్నారులకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సర్వీసులను వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 10 నుండి 13 తేదీ వరకు 6వ సచివాలయం, కపిలేశ్వరపురం రోడ్డు తహసిల్దార్ కార్యాలయం వద్ద,14వ సచివాలయం సత్యశ్రీ రోడ్డు లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. 24 నుండి 27 తేదీ వరకు 7 వ సచివాలయం వల్లూరి వారి స్ట్రీట్-01,కచేరి చవిడి వద్ద మరియు 1వ సచివాలయం,గొల్లలగుంట వద్ద ఈ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు.

## యోగా అనేది ప్రాచీన కాలంలో యోగులు, ఋషులు మానవాళికి అందించిన అమూల్యమైన కానుక

**యోగా అనేది మహోన్నత సాధనం ఎమ్మెల్యే**







**కొత్తపేట జూన్ 9. విశ్వం వాయిస్ న్యూస్.** యోగా అంటే ఆశయాలు మాత్రమే కాదని అదో మహోన్నత సాధనం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా కొత్తపేట మండలం వాడపాలెం పంచాయితీ కార్యాలయంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీన కాలంలో యోగులు,ఋషులు మానవాళికి అందించిన అమూల్యమైన కానుక అని తెలిపారు.యోగా సాధన ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కోరారు. మనసును, ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే శక్తి యోగా సాధన ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి మహోన్నతమైన యోగా సాధనకు ప్రపంచ దేశాలు సైతం ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. ప్రాంగణంలో అందరి చేత యోగా ప్రతిజ్ఞ చేయించిన అనంతరం గ్రామంలో యోగా అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే సత్యానందరావు నిర్వహించారు.

## కోనసీమ తిరుపతి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రముఖ టిడిపి నాయకులు



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 9. విశ్వం వాయిస్ న్యూస్.** వాడపల్లి వెంకన్న ను దర్శించుకుని వేద ఆశీర్వచనం తీసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు ఈ కార్యక్రమం టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి, మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, శ్రీ సుబ్బాలమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మెన్ పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, మండేల బాబీ, శ్రీను గంధం శ్రీ స్వామివారి దర్శించుకుని ఆశీర్వచనం తీసుకున్నారు.

## భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా విశిష్టతను విశ్వవ్యాప్తం చేయాలి

**తాసిల్దార్ కేజే ప్రకాశ్ బాబు,ఇంచార్జ్ డిఎల్పిఓ ఎంపిడివో ఏ రాజు**







**కొత్తపేట ఆలమూరు జూన్ 9. విశ్వం వాయిస్ న్యూస్.** భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా విశిష్టతను విశ్వవ్యాప్తం చేస్తూ, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తాసిల్దార్ కేజే ప్రకాశ్ బాబు, ఇంచార్జ్ డిఎల్పిఓ ఎంపిడివో ఏ రాజు అన్నారు. వారి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా యోగ పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్క వ్యక్తి యోగ పై అవగాహన కలిగి ఉండాలన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రతిరోజు నిత్యవసరంగా ఒక గంట పాటు ఏదో ఒక వ్యాయామం చేయాలని, ఇప్పటి కంప్యూటర్ కాలంలో ప్రతి మనిషి కూడా బిజీ బిజీ గా ఉండటంతో మనశ్శాంతి లేకుండా ఒత్తిడికి లోనై అనేక రకాల జబ్బులకు లోను అవుతున్నారన్నారు. ఇటువంటి వ్యక్తులకు యోగా నే పరిష్కారమని,యోగా, ధ్యానం వలన మనిషికి ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు, జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రామానుజుల శేషగిరిరావు, హౌసింగ్ ఏఈ డి శ్రీనివాస్, ఏపీవో జి అరుణ కుమారి, ఆర్డబ్ల్యుసి ఏఈ పద్మ,పలు శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆలోచనతో రండి చేయూతనందిస్తాం

**ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి**

**ఒక అడుగు ముందుకు వస్తే,చేయూతనందించి, పరిశ్రమ స్థాపనకు తోడ్పాటు అందిస్తాం**

**కోనసీమ స్టార్టప్ సమ్మిట్ సదస్సులో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్**





**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** యువత పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని, అందుకు అవసరమైన ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు సద్విని చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రపురం విజయ్ ఫంక్షన్ హాల్ నందు కోనసీమ స్టార్టప్ సమ్మిట్ పేరుతో జరిగిన స్కిల్ డెవలప్మెంట్,పరిశ్రమల స్థాపనపై జరిగిన అవగాహన సమావేశంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు మంజూరు చేస్తుందని,ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు.ఎమ్మెస్ ఎంఈ ల ద్వారా పరిశ్రమలు ప్రారంభించాలనే ఆలోచన ఉండి ఒక్క అడుగు ముందుకు వస్తే,పూర్తి సహకారం అందించి పరిశ్రమలు స్థాపించేందుకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.మహిళ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ఏడాదికి లక్ష 75 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఎలాంటి హామీ లేని రుణాలు లక్ష రూపాయల నుంచి కోటి రూపాయల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. రామచంద్రపురం నియోజవర్గంతో పాటు కోనసీమ జిల్లా పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన పరిస్థితులు మెండుగా ఉన్నాయని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా మారాలని పిలుపునిచ్చారు. సీడాప్, ఎమ్మెస్ ఎం ఈ,ఫుడ్ ప్రాసెసింగ్ ల ద్వారా సూచనలు,సలహాలు అందించి,బ్యాంకు రుణ సదుపాయం పొందే వరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అందజేస్తున్న ప్రత్యేక రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెస్ ఎం ఇ రాష్ట్ర చైర్మన్ శివ శంకర్ మాట్లాడుతూ రానున్న 2030 నాటికి ప్రతి ఇంట్లో పారిశ్రామిక ఉండాలన్నది ప్రభుత్వ ఆశయమన్నారు. యువత వినూత్నంగా ఆలోచించి,జీవితంలో ఉన్నతంగా స్థిర పడేందుకు కృషి చేయాలన్నారు. సాధించగలననే పట్టుదల, ఆసక్తి ఉంటే అనుకున్నది సాధించగలరని ప్రోత్సహించారు.కోనసీమ జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగాన్ని నిర్మించాలనే పట్టుదలతో మంత్రి సుభాష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఫ్లిప్ కార్ట్ కంపెనీ డైరెక్టర్ డిప్పి వంకాని ( ముంబై) మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతమని,ఇక్కడ తయారుచేసిన ప్రొడక్ట్స్ ఫ్లిప్కార్ట్ ద్వారా అమ్మకాలు చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఫ్లిప్కార్ట్ లో సుమారు 6 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారని,మీరు తయారు చేసిన ప్రోడక్ట్ మీరే స్వయంగా అమ్ముకునేలా వెసులుబాటు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలననే తపనతో మంత్రి సుభాష్ తమ ఫ్లిప్కార్ట్ కంపెనీను కోనసీమ సమ్మిట్ కు ఆహ్వానించారని తెలిపారు.అనంతరం కోనసీమ సమ్మిట్ పై రూపొందించిన బ్రోచర్ను మంత్రి సుభాష్,ఎమ్మెస్ ఎంఈ చైర్మన్ శివశంకర్, వివిధ శాఖల జిల్లా అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఉత్సాహవంతులైన యువకులు మహిళలు సమ సందేహాలను సమావేశంలో ప్రస్తావించగా, సంబంధిత జిల్లా అధికారులు వారి సమస్యలను నివృత్తి చేశారు.తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో అఖిల,మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్,ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జోనల్ మేనేజర్ మారుతి,సీడప్ జేడియం కిరణ్, పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణ,ఎడి హ్యాండ్లూమ్స్ పెద్దిరాజు, లీడ్ బ్యాంకు మేనేజర్, మత్స్యశాఖ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అధికారులు,జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,ప్రసంగి ఆదినారాయణ,చిక్కాల దొరబాబు,పలువురు అధికారులు,కూటమి పార్టీ నాయకులు,పెద్ద ఎత్తున యువతీ యువకులు హాజరయ్యారు.

## స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయం వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే




**కొత్తపేట జూన్ 9.విశ్వం వాయిస్ న్యూస్.** రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలు నేడు చేసిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కొత్తపేట ఆర్డీఓ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు ఆర్డీఓ శ్రీకర్ హాజరయ్యారు.

## ఎలక్ట్రికల్ లైన్ వైరు తగలడం వలన లారీకి కరెంట్ పాసై షాక్ తగిలి వ్యక్తి మృతి



**కొత్తపేట జూన్ 9. విశ్వం వాయిస్ న్యూస్.** కొత్తపేట మండలం పలివెల నుండి ముక్కామల మెయిన్ రోడ్డు లో టి యస్ 08 యు జె 0233 నెంబరు గల శ్రీహరి ఓం లాజిస్టిక్స్ కంటైనర్ లారీ డ్రైవరు రోడ్డు ప్రక్కగా పార్క్ చేసి సమయంలో ఎలక్ట్రికల్ లైన్ వైరు తగలడం వలన లారీకి కరెంట్ పాసై సంఘటనా స్థలంలోనే డ్రైవర్ చనిపోయాడు, కంటైనర్ లారీ టైర్లు కూడా అంటుకుంది. కొత్తపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి ఫైర్ సిబ్బంది సహాయంతో కరెంటు వైర్లు తప్పించి మంటలు అర్పి మృతదేహాన్ని వైద్య పరీక్షలు నిమిత్తం కొత్తపేట గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. కంటైనర్ లారీ రోడ్డు ప్రక్కన తన లారీని పార్కింగ్ చెయ్యగా ప్రమాదవశాత్తు పైన ఉన్న 6.2 కె వి లైను తగిలి తాను లారీ దిగుతుండగా కరెంటు షాక్ తగిలి చనిపోయినట్లు వి ఆర్ ఓ ఇచ్చిన ఫిర్యాదు పై కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి సురేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

## 11 జిల్లాలో ఏఐడీఆర్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు పర్యటన విజయవంతం చేయండి : పలివెల రాజు



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 11వ తేదీన అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నారని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక (ఉమ్మడి తూర్పుగోదావరి) జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై రామచంద్రపురం పట్టణంలో (అంబేద్కర్ కోనసీమ జిల్లా) జరిగే సమావేశంలో నాగేశ్వరరావు పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లా,మండల స్థాయి నాయకులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొని పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

## ఇశ్రాయేలు కుటుంబాన్ని పరామర్శించన మాజి మంత్రి



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** కే గంగవరం మండలం మసకపల్లి గ్రామానికి చెందిన భీమ్ సైనిక్ స్టేట్ అధ్యక్షుడు,తెలుగుదేశం నేత మేడిశెట్టి ఇశ్రాయేల్ తండ్రి వెంకట్రావు మరణ వార్త తెలుసుకుని వైఎస్ఆర్సిపి రాజమండ్రి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ మరియు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పు దుర్గా రమేష్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సాధికారత సమితి అధ్యక్షులు పామర్తి జయప్రకాష్,మాజీ రాష్ట్ర ఇండస్ట్రీ కార్పొరేషన్ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు సోడాదాసి రామ్,కే గంగవరం మండలం వైయస్సార్సీపి బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి కళ్యాణ్,ఎస్ ఏ ఎఫ్ నాయకులు అమలాపురం పార్లమెంటరీ శెట్టిబలిజ అధ్యక్షులు కడలి రాంపండు,అనసూరి సతీష్ ,మరియు పలువురు ప్రముఖులు ఇశ్రాయేలు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.



## ఏడిద సీతానగరంలో ఉచిత కంటి వైద్య శిబిరం...



**మండపేట మండలం... విశ్వం వాయిస్... రిపోర్టర్ అన్సారీ...** మండపేట మండలం ఏడిద సీతానగరం గ్రామంలో ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సౌజన్యంతో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణలు ప్రారంభించారు. తొలుత వీరిని ఏడిద సీతానగరం కూటమి నాయకులు పూలమాలలతో, దుశ్శాలువాలతో వీరు ఇరువురిని సత్కరించారు. అనంతరం ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో ఎమ్మెల్యే వేగుళ్ళ, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ లీలాకృష్ణ లకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లీలాకృష్ణ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఇటువంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం ఎల్.వి ప్రసాద్ వైద్యులు ఈ శిబిరంలో గ్రామస్థులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పిల్లా తాతాలు, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్యులు, తదితర్లు పాల్గొన్నారు

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్ర మండలం ద్రాక్షారామంలో నిరసన తెలియజేయడం జరిగింది. నిరసన ప్రధాన ఉదేశం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మరియు స్టీల్ ప్లాంట్ లో తొలగించిన 5400 మంది కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం,సీఐటీయూ, అంగన్వాడి,ఆశ జిల్లా నాయకులు మేడిశెట్టి దుర్గమ్మ,మలక సుభాషిణి,ఆదిలక్ష్మి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్లో 13వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు స్టీల్ ఉత్పత్తిలో కీలక పాత్ర వహిస్తున్నారు అని అన్నారు.ప్రైవేట్ కంపెనీల ఒత్తిడితో కేంద్ర బిజెపి ప్రభుత్వం 5400 మందిని తొలగించాలని 2024 సెప్టెంబర్లో నిర్ణయించిందని,దఫ దఫాలుగా ఇప్పటికీ 4000 మంది కార్మికులను తొలగింపు నోటీసులు,నష్టపరిహారం కూడా ఇవ్వకుండా చట్ట వ్యతిరేకంగా మే నెల నాటికి తొలగించింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ప్లాంట్ ను జైలుగా మార్చాయి.వందలాది మంది పోలీసులు ప్రతి డిపార్ట్మెంట్ వద్ద మోహరించారు.గత 40 సంవత్సరాలలో స్టీల్ ప్లాంట్ లోపల పోలీసులు మోహరించడం ఇదే ప్రథమం అని,కార్మిక నాయకులను కార్మికులను తీవ్రంగా బెదిరించడం అన్యాయమన్నారు.30 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు ఎందుకు కేటాయించలేదని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ప్రైవేటీకరణ విధానాలను,స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగాను,విశాఖ స్టీల్ లో తొలగించిన 5400 మంది కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే తిరిగి ఉద్యోగాలో పెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్,ఆశ వర్కర్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలించిన అధికారులు



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ : -** ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర మరియు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సత్యనారాయణ పరిశీలించారు.ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో భాగంగా పేషెంట్ యొక్క వివరములు అన్ని ఆధార్ కార్డు నెంబర్ తో,ఫోన్ నెంబర్ తో ఓటీపీతో కన్ఫామ్ చేసుకొని రిజిస్టర్ చేయవలెను.తదుపరి స్క్రీనింగ్,ల్యాబ్ టెస్టులు,మందులు వంటి వివరములు ఆన్లైన్లో నమోదు చేయవలెను చూచించారు.అలానే పేషెంట్ యొక్క వివరములు ఆన్లైన్లో భద్రపరచబడి ఉండును. కావున ప్రతి పేషెంట్ కి ఈ హెచ్ ఆర్ చేయవలెనని తెలిపారు.గర్భిణీ సేవలను ఆర్సిహెచ్ పోర్టల్లలో నమోదు చేయవలెను, పిల్లల యొక్క టీకాల పొందిన వివరములు యు విన్ పోర్టల్ నమోదు చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ ప్రశాంతి,డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు,సిహెచ్ఓ వీర వేణి, సూపర్వైజర్లు గంగాధర్, శ్రీమన్నారాయణ,వరలక్ష్మి మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బస్టాండ్ ఆక్రమణల తొలగించండి

**మండపేట టౌన్, విశ్వం వాయిస్, రిపోర్టర్ అన్సారీ...** మండపేట మెయిన్ రోడ్ లోని ఆర్టీసీ బస్టాండ్ లోని ఆక్రమణలు తొలగించాలని మండపేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కేవీవీ సాయిరాం కోరారు. ఈ మేరకు మండపేట మున్సిపల్ కమిషనర్ టివి రంగారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపేట నియోజవర్గం లో దాదాపు రెండు లక్షల పైగా జనాభాను కలిగి ఉన్నరన్నారు. నియోజకవర్గం లో ప్రయాణించాలంటే ముఖ్యంగా మండపేటలోని మెయిన్ రోడ్ లో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. బస్టాండ్ కాలక్రమేణ ఆక్రమణలకు గురైందన్నారు. ప్రయాణికులు కూర్చోడానికి నిలబడడానికి అవకాశం లేకుండా ఉందన్నారు. బడ్డీకోట్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆక్రమణలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. దీని వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆక్రమణదారులు ప్రయాణికులను అక్కడ నిలబడవద్దని బెదిరిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది ఆక్రమణదారులు ఆ ప్రాంతంలో ఎటువంటి వ్యాపారంలో నిర్వహించకపోయినప్పటికీ ఖాళీ బట్టి కోట్లు పెట్టి ప ఆ స్థలాన్ని ఆక్రమించారనీ ఆరోపించారు.బడ్డీతో సహా ఆ ప్రాంతాన్ని అమ్మేస్తున్నారని ఆరోపించారు. మెయిన్ రోడ్ ఆర్టీసీ బస్టాండ్ లో గతంలో నిర్మించిన బస్ షెల్టర్ లక్ష్యం నీరుగారిపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. లోపలికి వచ్చి పోయే ఆర్టీసీ బస్సులు మలుపు తిరగడానికి కూడా అంతరాయం కలుగుతుందన్నారు. దీనివల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ వాపోయారు.మండపేట కమ్మ సంఘం వద్ద, మసీదు పక్కన కూడా ప్రయాణికులు



బస్సులు ఎక్కుతరన్నారు.ఆయా ప్రాంతాల్లో కూడా ఆక్రమణలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. మెయిన్ రోడ్ ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న అన్ని ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో టౌన్ బిజెపి అధ్యక్షులు నాళం పణిప్రకాష్, పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు పందిరి వీర్రాజు, బిజెపి ప్రధాన కార్యదర్శి కోటిపల్లి కృష్ణమాచార్యులు, వేత్సా ప్రసాద్, పాలిక రమణ తదితరులు పాల్గొన్నారు.

## దళితులు నడిచే రోడ్డును మూసేసిన వారిపై

# చట్ట ప్రకారం చర్యలు తీసుకోండి

మూసివేసిన సంఘటనపై న్యాయ విచారణ చెయ్యాలి

వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి

దళిత సంఘాలు డిమాండ్

రాజోలు నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-సఖినేటిపల్లి దళితులు నడిచే రోడ్డును ఉద్దేశ్యపూర్వకంగా మూసేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజోలు నియోజకవర్గ దళిత సంఘాల జేఏసీ నాయకులు సఖినేటిపల్లి మండల తాసీల్దార్ ఎం వెంకటేశ్వరరావు కు పిర్యాదు చేసారు.ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తాసీల్దార్ ను కల్సిన రాజోలు నియోజకవర్గ దళిత సంఘాల జేఏసీ నాయకులు సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో కొత్తపేట కాలనీలో నివసిస్తున్న ఎస్సీ సామాజికవర్గ ప్రజలు నడిచేదారిని మూసివేసిన సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని,ఎస్సీ సామాజిక వర్గంపై కొనసాగుతున్న వివక్షతపట్ల చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా పిర్యాదు చేసారు.రాజోలు నియోజకవర్గంలోనున్న మండల తాసీల్దార్లు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించడంలో పూర్తిగా బాధ్యతరహితంగా వ్యవహరించడం వల్ల అట్రాసిటీ జరుగుతుందని ఈ సందర్భంగా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ దళిత సంఘాల జేఏసీ అధ్యక్షులు చింతా రాజబాబు మాట్లాడుతూ మెమోరాండం ఇవ్వడానికి వచ్చిన నియోజకవర్గంలోని దళిత సంఘాల జేఏసీ నాయకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సఖినేటిపల్లి తాసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్ కు పిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో రాష్ట్ర ఎస్సీ కమీషన్ విజయవాడ



వారికి,జాతీయ ఎస్సీ కమీషన్ న్యూఢిల్లీ వారికి ఈ విషయముపై పిర్యాదు చేయ్యనున్నట్లు దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సఖినేటిపల్లి మండల ఎస్సీ సంక్షేమ సంఘ అధ్యక్షులు తోటే ప్రతాప్,రాజోలు, సఖినేటిపల్లి మండలాల జేఏసీ అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్,తాడి సహ దేవుడు,మలికిపురం మండల ఎస్సీ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి నల్లి శివకుమార్,దళిత చైతన్య వేదిక ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్,చింతా శ్రీనివాస్, మోకా సురేష్,కుసుమ చంద్ర శేఖర్,కె సురేంద్ర,వై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి మృతి



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్, ప్రతినిధి :** జీవనోపాధి కోసం బయలుదేరి విగతజీవిగా మారిన యువకుని ఉదాంతమిది, విషయంలోకి వెళితే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, రాయవరం గ్రామం ఇందిరా కాలనీకి చెందిన వేమగిరి రాజేష్ (32) స్థానికంగా భార్య చంద్రావతి (27) కుమారుడు (3) తో నివాసం ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు యథావిధిగా సోమవారం విధులు నిమిత్తం వెళ్లి ట్రాక్టర్ లోడు తో వెళుతుండగా అదుపుతప్పి బోల్తా పడడం తో ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటగా, వారి కుటుంబానికి మండల పరిషత్ అధ్యక్షులు వెంకటరమణ, గ్రామ సర్పంచ్ రామకృష్ణ, వార్డు మెంబర్లు మందపల్లి మణమ్మ కొండలరావు, లంకచందు లు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు, ఈ సంఘటన తో మండల కేంద్రమైన రాయవరం లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా తప్పనిసరి....




**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్,ప్రతినిధి :** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మాసోత్సవాలలో భాగంగా రాయవరం మండలం మాచవరం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఆరోగ్యవంతమైన జీవితానికి యోగా అవసరమని నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు, దేశ వ్యాప్తంగా జూన్ 21 న యోగా దినోత్సవం నిర్వహిస్తుండగా, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పెద్ద ఎత్తున యోగాంధ్ర పేరుతో ర్యాలీ లు నిర్వహించి యోగ పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలని సూచిస్తూ, మంచి ఆరోగ్యపు అలవాటు లు ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. యోగ ద్వారా దీర్ఘ కాల వ్యాధులు దూరం అవుతాయని పేర్కొన్నారు..ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, మేడపాటి రవీందర్ రెడ్డి,రిమ్మలపూడి సత్యనారాయణ, తీపర్తి శ్రీ రమేష్,గండి చంద్రశేఖర్, కోడి చిన్న అప్పారావు, పొడగట్లపల్లి బ్రహ్మాజీ, కొవ్వూరి సూరి రెడ్డి, మేడపాటి అశోక్ రెడ్డి, మేడపాటి కృష్ణారెడ్డి, పడాల గేడ్డం రెడ్డి, ఏలేటి పెద్ద అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్,అర్ పి లు, ఎంజీఎన్ఆర్జీఎస్ సిబ్బంది, సచివాలయ,పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉక్కు పరిశ్రమలో తొలగించిన 5400 కార్మికులను తిరిగి చేర్చుకోవాలి

......కేంద్ర కార్మిక సంఘాల ధర్నా

.....అర్సలర్ మిట్టల్ ఇనుప ఘనులకోసం బాబు సిఫారసు అన్యాయం....

**కాకినాడ, కలక్టరేట్ : విశ్వం వాయిస్ న్యూస్** విశాఖ ఉక్కు పరిశ్రమలో అన్యాయంగా తొలగించిన 5400 కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధులలోకి తీసుకోవాలని కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ కలక్టరేట్ వద్ద నిరసనధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. వేంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం నాయకులు వల్లూరి రాజబాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖ ఉక్కు పోరటంపై తీవ్ర ఆంక్షలు విధిస్తూ ఉక్కు పరిశ్రమలోపల రాష్ట్ర పోలీసులను మోహరించి పోరాడే కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని విమర్శించారు. బీజేపీ ప్రేవేటికరణ విధానాలకు డూడూ బసవన్నలా చంద్రబాబు తలుపుతూ ప్రజాస్వామిక పోరాటాన్ని అడ్డుకుంటు రాష్ట్ర ప్రజలు చేసిన ప్రాణత్యాగాలను అవమానించారన్నారు. అసలు పరిశ్రమే పెట్టని అర్సలర్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ కోసం కేంద్రానికి ఇనుప ఘనులు కేటాయించాలని సిఫారసు చేసిన బాబుగారికి విశాఖ ఉక్కు ఘనుల విషయం ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. తొలగించిన 5400 కార్మికులను తక్షణం తిరిగి విధులలో చేర్చుకోవాలని, విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత ఘనులు కేటాయించాలని, పేవేటికరణ విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, పెంక్షనర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, ఏపీ మెడికల్ రిప్రజెంటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, రాష్ట్ర కోశాధికారి దుంపలు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వర్మ, ఐఎఫ్టియు నాయకులు ఐఎఫ్టియు నాయకులు ఆర్. రఘువులు, జి దుర్గారావు, శ్రీపాదం సత్తిబాబు, ఆదినారాయణ , రాజు, రాము, ఐసీసీటీయూ రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ, ఎస్.నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు బంగారు రాజేష్, జనిపెల్లి అప్పన్న, కటారి నాగేశ్వరరావు, కే రవీంద్ర, నాగేశ్వరరావు, సింగంపల్లి దుర్గ, గాది వరలక్ష్మి, ఎం అప్పారావు, లండ కావయమ్మ, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఏ. ఐ.ఎఫ్. టి.యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు డొక్కలూరు సంగీత రెడ్డి దుర్గాదేవి డి నారాయణ మూర్తి రాయుడు గోవింద బొచ్చ ఏసు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పోలీస్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్‌కు 59 ఫిర్యాదులు....

పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి-జిల్లా ఎస్పీ...



**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్** ఈరోజు పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునకు 69 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేశారు ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు జారీ చేశారు
జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## యోగా పై అవగాహన కొరకు యోగాంధ్ర 2025




**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి మల్లవరం పంచాయతీ పరిధిలోని పత్తి గొంది గ్రామంలో జూన్ 21వ తేదీన ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు యోగాంధ్ర 20 25 కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పి మల్లవరం సర్పంచ్ పంపన రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరగబోయే ప్రపంచ యోగా దినోత్సవం గురించి పత్తిగొంది అంబేద్కర్ విగ్రహం నుండి ఎంపియుపి పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలకు యోగ పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంపన రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు దున్న రాంబాబు, వార్డ్ మెంబర్లు, పంచాయతీ సెక్రెటరీ ఎస్ వెంకటరమణ, డ్వాక్రా సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్ మరియు ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతత కు యోగా ఎంతో ముఖ్యం...



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్** యోగాను రోజు సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతోపాటు వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న వారు మరింత సమర్థతతో విధులు నిర్వర్తించేందుకు యోగ దోహద పడుతుందని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ తెలిపారు. స్థానిక త్రీ లైట్ జంక్షన్లో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ పాల్గొన్నారు ఈ యోగాంధ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది యోగాసనాలు నిర్వహించి ర్యాలీగా బయలుదేరి జిల్లా పరిషత్ సెంటర్ వద్ద వరకు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర మంతట పండుగ వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల కోసం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఒక యజ్ఞంగా నిర్వహిస్తున్నారని యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత తో పాటు మంచి ఆరోగ్యం వస్తుందని అన్నారు అంతేకాక పరిశుభ్రత పరిశుభ్రత, పచ్చదనం వంటి కార్యక్రమాలతో పాటు అందరి ఆరోగ్యంపైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు అని ఆమె తెలిపారు. ప్రాచీన కాలం నుంచి భారతదేశంలో యోగాకు ప్రత్యేక స్థానం ఉందని మన పూర్వీకులు యోగాను సాధన చేయడం ద్వారానే ప్రశాంతమైన జీవనాన్ని గడిపారన్నారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకుని మనం కూడా యోగా సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏ.పి.మోడల్ స్కూల్ విద్యార్థికి 2025 షైనింగ్ స్టార్స్ అవార్డు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పదవ తరగతి, ఇంటర్ మీడియెట్ విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.డి.ఏ. ప్రభుత్వ విద్యాశాఖ బహూకరించే షైనింగ్ స్టార్స్ అవార్డును కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల (ఏపి.మోడల్ స్కూల్) కూడా కైవసం చేసుకుంది. జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ పర్యవేక్షణలో పదవ తరగతి విభాగంలో జిల్లా వ్యాప్తంగా 132 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. వీరిలో శంఖవరం ఆదర్శ పాఠశాలలో 10 వ తరగతి చదివి 2025 వార్షిక పరీక్షల్లో మొత్తం 600 లకు గాను 584 మార్కులను సాధించిన ఎద్దు బాలమురళి కృష్ణ ఒకరు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఇతను కూడా ఎంపిక అయ్యాడు. కాకినాడ బాలాజీ చెరువు కూడలిలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో పురస్కారాల ప్రదానోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ సోమవారం ఏర్పాటు చేసింది. దీనిలో జిల్లాలోని పలువురు షైనింగ్ స్టార్స్ తోబాటు శంఖవరం ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎద్దు బాలమురళి కూడా పతకం, ప్రశంసా పత్రంతో పాటు రూ. 20,000 నగదును మునిసిపల్ పరిపాలనాశాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి నారాయణ, కలెక్టరు షాన్ మోహన్ సగిలి, కాకినాడ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు వనమాడి వేంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ రాష్ట్ర ప్రభుత్వం తరఫున బహుకరించారు. ఎంతో ప్రతిభ కనబరచిన ఎద్దు బాల మురళిని శంఖవరం మండల విద్యాశాఖ అధికారి సూరి సెట్టి వెంకట రమణ, ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ వై.ఎస్.వి.కిరణ్, పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

## తాళ్లరేవులో యోగాంధ్ర 2025 అవగాహన ర్యాలీ







**తాళ్ళరేవు, కాజులూరు, విశ్వంవాయిస్ న్యూస్ డెస్క్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలోని తాళ్లరేవు గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తాళ్ళరేవు సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈనెల 21వ తేదీన జరగబోయే ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా చేయడం ఆరోగ్యానికి ఎంత మేలు చేకూరుతుందో ర్యాలీ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ప్రతిరోజు యోగా చేయండి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండండి అనే నినాదంతో ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, రెడ్డి బాబు, ఆశా వర్కర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు నాయకులు పాల్గొన్నారు. కాజులూరు మండలం శీలలంక గ్రామంలో ఒంటితాడి సర్పంచ్ బ్రహ్మాజీ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి, యోగాలోని మెలకువలు స్థానిక ప్రజలకు తెలియజేశారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మరియు శీలలంక గ్రామ ప్రజలు పాల్గొని యోగా చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంత లాభదాయకమో ప్రజలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఒంటి తాడి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.

# బిల్లులో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

కాకినాడ స్పెషల్ సానిటేషన్ కార్మికుల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి...




**కాకినాడ, కలెక్టరేట్: విశ్వం వాయిస్ న్యూస్** ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయుసి అనుబంధ సంఘ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన ధర్నా. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో (ఆప్కాస్) పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు మే నెల లో జీతాలు సగం సగం మాత్రమే పడ్డా యని, పారిశుద్ధ్య కార్మికులను చులకనగా చూస్తూవారికి మస్తర్లు వేయడంలో సచివాలయ హెల్త్ సెక్రటరీ లు, ఇన్స్పెక్టర్ అలసత్వం వహించడం వల్ల, కేవలం వారి నిర్లక్ష్యం వల్ల వారికి జీతాలు తక్కువ పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ అధికారులు మరలా బిల్లు పెట్టినఅది వస్తాయో రాయో సమాచారం కూడా తెలియదని మున్సిపల్ కార్యాల చుట్టూ ప్రదర్శన చేయవలసి వస్తుందని వస్తుందని, బిల్లులో అలసత్వం వహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ,ముఖ్యంగా 12, 14 సర్కిల్లో పనిచేస్తున్న సచివాలయ హెల్త్ సెక్రటరీలు , ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకుని వారి జీతాల నుండి రికవరీ చేసి కార్మికులకు జీతాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. కాకినాడ స్పెషల్ గా సానిటేషన్ గా పనిచేస్తున్న కార్మికులకు 4 నెలలుగా జీతాలు మంజూరు కాలేదని, జీతాలు సకాలంలో మంజూరు లేక కార్మికులు అప్పులఇబ్బందులకు గురవుతున్నారని, కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ గారి జోక్యం చేసుకొని తక్షణమే స్పందించి వారికి జీతాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. పర్మనెంట్ ఎంప్లాయిస్ కి యూనిఫామ్, రైన్ కోట్స్, సబ్బులు, నూనెలు మంజూరు చేయాలని, సర్వీస్ పే స్కేల్ అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, జనపల్లి అప్పన్న, కటారి నాగేశ్వరరావు, కే రవీంద్ర, నాగేశ్వరరావు, సింగంపల్లి దుర్గ, గాది వరలక్ష్మి, ఎం అప్పారావు, లండ కావయమ్మ, దుర్గాప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు

## వాలీబాల్ క్రీడలో రాణిస్తున్న యానాం యువకుడు

**యానాం, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం కు చెందిన యువకుడు వాలిబాల్ క్రీడలో రాణిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నాడు. భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రైమ్ వాలీబాల్ టోర్నీలో యానం సీతంపేట కు చెందిన క్రీడాకారుడు విష్ణువర్ధన్ చెన్నై బ్లీడ్ యూనివర్సల్ ఫ్రాంచైజీ జట్టు వేలంలో రూ 3 లక్షల రూపాయలకు దక్కించుకుంది. ఈ నేపథ్యంలో తనను వేలంలో చెన్నై జట్టు తీసుకుందని విష్ణువర్ధన్ మీడియాకు తెలిపారు. వాలీబాల్ టోర్నీలో పాల్గొనడానికి అవకాశం దక్కించుకున్న యువకుడికి యానం నుండి పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేసి, యానం ప్రతిష్టను మరింత ముందుకు నడిపించే విధంగా పోటీలలో ముందుకు సాగాలని అభినందించారు.



# 15 రోజుల్లో అక్రమ భారీ వాహనాల రావాణాను నిలిపి వేయాలి

## శంఖవరం తాహసిల్దారుకు జనసేన మేకల కృష్ణ ఫిర్యాదు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లోని కోటనందూరు - కత్తిపూడి గ్రామాల మధ్యలోని రోడ్లు భవనాల శాఖ రహదారి మార్గం (సర్వీస్ రోడ్డు)పై రౌతులపూడి మండలం రాఘవపట్నం, గుమ్మరేగుల, సంతపైడిపాల, ములగపూడి, మాతయ్యపేట, ఉప్పంపాలెం, జల్దాం గ్రామాలు, అనకాపల్లి జిల్లా నాతవరం, నర్సీపట్నం మండలాల నుంచి ఏవిధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా రవాణా నియమ నిబంధనలు పాటించకుండా బ్లాక్ మెటల్, లేట్రేట్ క్వారీల నుంచి లాటరైట్, నల్ల రాయి, ఎర్ర రాయి, గ్రావెల్, చెరువుల మట్టిని గత కొన్ని సంవత్సరాల కాలం నుండి వందలాది లారీల్లో అతి బరువు, భారీ వేగంతో తరలిస్తూ ప్రజలు, పాదచారులు, విద్యార్థులు, పెంపుడు జంతువులు, మూగజీవాలు, వాహన ప్రయాణీకులకు ప్రమాదాలను కలిగిస్తూ, గ్రామీణ రహదారులను నిత్యం ధ్వంసం చేస్తూ పర్యావరణ, వాతావరణ కాలుష్యానికి కారణమవుతోన్న పెట్టుబడిదారీ వర్గాల వ్యాపార సంబంధ భారీ టిప్పర్ ట్రైలర్ లారీలను 15 రోజుల్లో నిలిపివేయాలని కోరుతూ శంఖవరం మండల తాహసిల్దార్ అల్లాడి తాతారావు, శంఖవరం మండల ప్రజా పరిషత్తు పూర్తి అదనపు బాధ్యతల అభివృద్ధి అధికారి నూనె మురళీకృష్ణ గంగాధర్ ప్రసాదుకు జిల్లా తంతి సమాచారశాఖ సలహా మండలి సభ్యుడు, శంఖవరం జనసేన పార్టీ అధ్యక్షుడు, స్వచ్ఛంద సేవాకర్త మేకల కృష్ణ సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ తాతారావుతో మేకల కృష్ణ మాట్లాడుతూ సమస్యను సమగ్రంగా వివరించారు. ప్రజా రవాణా, ప్రజలకు నిత్యావసర వస్తువుల సరకుల రవాణా, ప్రభుత్వ భవనాలు, పరిపాలనా సముదాయాలు, ప్రజలు నివాస గృహాలు, వ్యాపార నిర్మాణాలు కొరకు మెటిరీయల్ తరలించు కొనుటకు మాత్రమే ప్రజల సౌకార్యార్థం ప్రభుత్వం నిర్మించిన కోటనందూరు - కత్తిపూడి రోడ్డులో ఈ భారీ లారీలు రౌతులపూడి, బంగారయ్యపేట, శృంగవరం, మెరకచామవరం, శంఖవరం, శాంతి ఆశ్రమం అడ్డురోడ్డు, నెల్లిపూడి, కత్తిపూడి గ్రామాల మీదుగా జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్నాయి. ఒక్కోటీ 40 టన్నుల బరువున్న ఈ లారీల్లో ఒక్కోటీ 5 నుండి 8 టన్నుల బరువు కల్గిన బండరాళ్ళతో లారీ మొత్తం మీద 50 టన్నులకు మించిన బరువు గల సరుకును తరలిస్తున్నాయి. ఫలితంగా



నిత్యం అధిక బరువు కల్గిన లారీలు చూసి ప్రజలు బెంబెలెత్తి పోతున్నారు. సైకిల్, ద్విచక్ర, కారు, ఆటోలు, నడిచి వెళ్ళే మనుషులు ప్రయాణం చేయడానికి హడలిపోతున్నారు.

ప్రజా, ప్రభుత్వం అవసరాల నిమిత్తం ఉపయోగించవలసిన సర్వీసు రోడ్డులో ఫిట్నెస్ సక్రమంగా లేని వందలాది లారీలు కాకినాడ, ఉప్పాడ, మూలపేట, తదితర ప్రాంతాలలో సముద్రం వద్ద పోర్టులు, ఇతర వ్యాపార, కాంట్రాక్టు పనులు, రియల్ ఎస్టేట్ నిర్మాణాల నిమిత్తం వాహన సామర్థ్య పరిమితికి మించిన అతి బరువుతో భారత్ బెంజ్, టాటా కంపెనీల లారీలు అతివేగంగా వెళ్తున్నాయి. అందువల్ల అనేక ప్రాంతాల్లో ఎన్నెన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని, వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయని తాహసిల్దారుకు కృష్ణ వివరించారు. గుమ్మరేగుల నుండి కత్తిపూడి మధ్యలో రౌతులపూడి, శృంగవరం వద్ద బ్రిటీషర్ల వలస పాలనలో నిర్మించిన పురాతన వంతెనలు, శంఖవరం, రౌతులపూడిల్లోని దుర్గాదేవి దేవాలయాలు వద్ద పురాతన వంతెనలు ఇప్పటికే శిధిలావవస్థలో ఉన్నాయి. వీటిపై 40 నుండి 50 బరువు గల వాహనాలు ప్రయాణిస్తే అవి ఏదో రోజు కూలిపోతాయనే కనీస పరిజ్ఞానం కూడా రోడ్లు, భవనాల శాఖ అధికార్లకు లేకపోవడం శోచనీయ మన్నారు. అతి బరువుతో లారీలు ఈ వంతెనలపై రవాణా చేస్తున్నప్పుడు అవి కూలిపోతే అదే సమయంలో జన రవాణా చేయుచున్న ఆర్.టి.సి. బస్సులు, స్కూల్ బస్సులు ప్రయాణిస్తున్నప్పుడు విలువైన మానవ ప్రాణాలు కోల్పోవలసిన ప్రమాదం ఉందనే కనీస పరిజ్ఞానం ఆర్ %డ% బి శాఖ అధికారులకు లేకపోవడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టం అన్నారు. అందువల్ల ఈ అక్రమ భారీ వాహనాల రావాణాను 15 రోజుల్లో పూర్తిగా నిలిపి వేయడానికి తగు చర్యలు తీసుకోవాలని మేకల కృష్ణ కోరారు. కృష్ణ వెంట విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, శంఖవరం మండలం కొంతంగి కొత్తూరు గ్రామానికి చెందిన జనసేన నేత గొర్లి నాగేశ్వరరావు ఉన్నారు.

# షైనింగ్ స్టార్స్ పురస్కారాల ప్రదానం

**కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తుందని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరి నారాయణ పేర్కొన్నారు.

సోమవారం కాకినాడ టీటీడీ కళ్యాణ మండపంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ అవార్డులకు సంబంధించిన షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరి నారాయణ.. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరంబీ పెద్దాపురం, జగ్గంపేట, కాకినాడ పట్టణం, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు నిమ్మకాయల చిన్నరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, పంతం నానాజీ, పరుపుల సత్యప్రభ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ తదితరులు హాజరై, పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల క్రింద రూ.20 వేలు, మెడల్, ప్రసంశాపత్రాలను అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలు, వారు అభిరుచులు తెలుపుతూ అచీవ్మెంట్, డ్రీమ్, గ్రాటిట్యూడ్ ఇతర విషయాలతో విద్యార్థులే స్వయంగా రాసి, అందంగా చిత్రించిన షైనింగ్ స్టార్స్ వాల్స్ ను జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు అందరూ పరిశీలించారు.

తొలుత ప్రతిభా పురస్కారానికి ఎంపికైన పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు, తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ నేరుగా మాట్లాడారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించడానికి గల కారణాలు, తల్లిదండ్రుల వివరాలు, తమ చదువుకున్న




పాఠశాశ, కళాశాలలోని ఉన్న వసతులు, తదుపరి చదువులకు ఎంచుకున్న కోర్సులు వాటి వివరాలు, భవిష్యత్తు ప్రణాళికలను సభలో వివరించారు. కాకినాడ రూరల్ మండలం స్వామి జూనియర్ కళాశాలకు చెందిన దివ్యాంగురాలు విసరపు.హాసినిశ్రీ, సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన చిడత శివలక్ష్మి ని ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శివలక్ష్మి తదుపరి చదువుల బాధ్యతను ఎమ్మెల్సీ పేరభతుల రాజశేఖరం, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తీసుకుంటామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖకు సంబంధించి పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. సైనింగ్ స్టార్స్-2025 కింద జిల్లాలోని పదో తరగతి విద్యార్థులకు సంబంధించి అన్ని యాజమాన్యాల్లో మండలానికి ఆరుగురు చొప్పున జిల్లా వ్యాప్తంగా 132 మందిని, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ, దివ్యాంగుల కేటగిలలో ఆయా గ్రూపులకు చెందిన 36 మంది మొత్తం 168 మందికి ప్రతిభ పురస్కారాలకు అత్యంత పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులోనూ కొనసాగించి ఆయా రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం,పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, శాసనసభ్యులు వనమాడి కొండబాబు , జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ,

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ,మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ తదితరులు ప్రసంగించారు.

కార్యక్రమంలో జేడ్పీ సీఈవో లక్ష్మణరావు, జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి పి.రమేష్, ఎస్ఎస్ఏ పీఓ పీ. వేణుగోపాల రావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డీఐఈవో ఐ.శారద, డీవైఈవోలు, ఎంఈవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ‘మోదీ 3.0’కు 11 ఏళ్లు

**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యింది. గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ‘వికసిత్ భారత్‌కా అమృత్ కాల్’ అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రధానిగా 11 ఏళ్ల పాలనపై నరేంద్ర మోదీ సోమవారం ఎక్స్ వేదికగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సుపరిపాలన, అభివృద్ధిపై ఔఆం సర్కార్ దృష్టిపెట్టిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 11 ఏళ్లలో విభిన్న రంగాల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్.. మా ఎన్డీఏ సూత్రం.. అదే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల సమగ్ర పురోగతిపై దృష్టి సారించామని తెలిపారు. సమష్టి విజయం పట్ల గర్విస్తున్నా.. వికసిత్ భారత్ నిర్మాణానికి ముందుకెళ్తున్నామని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ౘ11జవజీతీబూటూవలజీ హ్యాష్ ట్యాగ్ తో ట్వీట్ చేశారు.గత 11 సంవత్సరాలలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకం పేదల సంక్షేమాన్ని నిర్ధారించడంపై దృష్టి పెట్టిందని మోదీ పేర్కొన్నారు. ఉజ్వల లేదా ప్రధానమంత్రి ఆవాస్, ఆయుష్మాన్ భారత్ లేదా భారతీయ జనౌషధి లేదా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అయినా, ఈ పథకాలన్నీ దేశప్రజల ఆశలను నెరవేర్చాయన్నారు. ఈ సమయంలో, పూర్తి అంకితభావం, సేవా స్ఫూర్తితో ప్రజల జీవితాలను సులభతరం చేయడానికి తాము అన్ని ప్రయత్నాలు చేసామని మోదీ తెలిపారు. గత పదకొండు సంవత్సరాలుగా అనేక సానుకూల మార్పులు వచ్చాయని.. ఇవి ‘జీవన సౌలభ్యాన్ని’ పెంచాయని మోదీ పేర్కొన్నారు. నమో యాప్ ఈ పరివర్తనాత్మక ప్రయాణంలో మిమ్మల్ని ఇంటరాక్టివ్ గేమ్‌లు, క్విజ్‌లు, సర్వేలు, సమాచారం, నిమగ్నం, స్ఫూర్తినిచ్చే ఇతర ఫార్మాట్‌ల ద్వారా వినూత్న పద్ధతిలో తీసుకెళుతుందని వివరించారు. సుపరిపాలన ? పరివర్తనపై స్పష్టమైన దృష్టి ని కేంద్రీకరించామని.. 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు.. సమిష్టి భాగస్వామ్యంతో, భారతదేశం విభిన్న రంగాలలో వేగవంతమైన మార్పులను చూసిందని మోదీ పేర్కొన్నారు. 11 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన రైతు అనుకూల కార్యక్రమాలు ఎంతగానో ప్రభావం

## అత్యంత వైభవంగా ధనమ్మ తీర్థం

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్,(భక్తి):** మండల కేంద్రమైన తాళ్ళరేవు లోని మాధవ రాయుడి పేటలో కొలువైన గ్రామదేవత ధనమ్మ తీర్థ మహోత్సవాలు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పురాతన కాలం నుండి వేంచేసిన ఈ దేవాలయానికి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జాతర మహోత్సవాలు జరిపించడం గ్రామస్తుల సహకారంతో ఈ తీర్థ మహోత్సవాలు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు తీర్థ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళరేవు పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగులు కేంద్రమంత్రికి లేఖాస్త్రాలు.....

**కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్** భారతీయ తపాలా విశ్రాంత ఉద్యోగులు కేంద్ర మంత్రికి లేఖాస్త్రాలు సంధించారు.ఆల్ ఇండియా పోస్టల్%డ%ఆర్ఎమ్ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకుఎస్ 3వ విడతలో భాగముగా 113 పెన్షనర్లు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్యకి డిమాండ్స్ సాధన కోసం 5రూపాయల కవర్ లో ఎవరికీ వారు డైరెక్ట్ పోస్ట్ చేశారు. అల్ ఇండియా పోస్టల్ %డ% ఆర్.ఏం. ఎస్. పెన్సనర్స్ అసోసియేషన్ కాకినాడ డివిజన్ తరపున ప్రెసిడెంట్ జి.వి లక్ష్మీ నారాయణ, కార్యదర్శి తురగా సూర్యారావు, ఫైనాన్స్ కార్యదర్శి సిహెచ్ రామారావు కాకినాడ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉన్న పోస్టల్ డబ్బాలో వేసినారు, ఈకార్య క్రమంలో అసోసియేషన్ తరపున ప్రెసిడెంట్.జివి. లక్ష్మీనారాయణ కార్యదర్శి.తురగా సూర్యారావు ఫైనాన్స్ కార్యదర్శి సిహెచ్ రామారావు నాయకత్వం వహించారు.




## కమల్ హాసన్ కు సుప్రీంలో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ :** థగ్ లైఫ్’ సినిమాపై కర్ణాటకలో నిషేధం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. అయితే ఈ నిషేధాన్ని ఎత్తివేయాలని కోరుతూ నటుడు కమల్ హాసన్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. కోర్టు ద్వారా కేసును పరిష్కరించడానికి ఆయన శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టులో విచారణలో ఉండగానే కమల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే అక్కడ కూడా లోక నాయకుడికి ఎదురుదెబ్బ తగిలింది. పిటిషన్ పై సోమవారం (జూన్ 09) విచారణ జరిపిన భారత అత్యున్నత న్యాయస్థానం ఇప్పుడీ పిటిషన్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేమని, హైకోర్టు తీర్పు చెప్పే వరకు వేచి ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా ‘కన్నడ తమిళం నుంచి పుట్టింది’ అని కమల్ హాసన్ చేసిన ప్రకటనపై కన్నడిగులు తీవ్రంగా మండిపడుతున్నారు. దీని కారణంగా, ఆయన నటించిన ‘థగ్ లైఫ్’ సినిమాను కర్ణాటకలో విడుదల చేయకూడదని నిర్ణయించారు. అయితే దీనిపై కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు కమల్. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు సినిమాను విడుదల చేయడం అసాధ్యమని పేర్కొంది. కన్నడ ప్రజలు క్షమాపణ చెబితేనే సమస్య పరిష్కారం అవుతుందని కోర్టు పరోక్షంగా సూచించింది. ప్రస్తుతం ఈ పిటిషన్ జూన్ 10న విచారణకు రానుంది. అయితే అంతకు ముందు కమల్ హాసన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు అక్కడ కూడా కమల్ కు ఎదురుదెబ్బ తగిలింది.“కర్ణాటకలో థగ్ లైఫ్ కు వ్యతిరేకంగా బెదిరింపులు వస్తున్నాయి. ఈ సినిమాను ప్రదర్శించడానికి అనుమతి లేదు” అని ఆ బృందం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ ను విచారించడానికి జస్టిస్ పికె మిశ్రా నిరాకరించారు. పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించాలని ఆదేశించారు.‘థగ్ లైఫ్’ చిత్రానికి మణిరత్నం దర్శకత్వం వహించారు. కమల్ హాసన్, శింబు, త్రిష, అభిరామి తదితరులు ఈ చిత్రంలో నటించారు. ఇటీవలే పాన్ ఇండియా స్థాయిలో రిలీజైన ఈ చిత్రం అభిమానుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. నాలుగు రోజుల్లో ఈ చిత్రం కేవలం రూ. 36 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగింది.

## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. వర్తమానం గురించి మాట్లాడటం మానేసి.. 2047 గురించి కలలు కంటోందని ధ్వజమెత్తారు. మహారాష్ట్రలోని ఠానే జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై రాహుల్ ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. మోదీ సర్కార్ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో.. ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోందన్నారు. రైలు నుంచి కింద పడి పలువురు ప్రాణాలు కోల్పోయారు. భారతీయ రైల్వేలను కోట్లాది మంది ప్రజల జీవితాలకు వెన్నెముకగా అభివర్ణించిన రాహుల్ గాంధీ.. కానీ, ఆ సంస్థ ఈ రోజు అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ పాలనలో జవాబుదారీతనం లేదు.. మార్పు లేదు.. కేవలం ప్రచారమే ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2025 గురించి మాట్లాడటం మానేసి 2047 కోసం కలలు కంటోందన్నారు. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలను చూసేదెవరు? అని ప్రశ్నించారు. రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఠానే జిల్లాలోని ముంబ్రా, దివా స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి పలువురు ప్రయాణికులు జారిపడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా.. పలువువురికి గాయాలైన విషయం తెలిసిందే.

## 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయుగం

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో ట్వీట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశం లేని పాలన కొనసాగేదని అన్నారు. ‘గరిష్ట పాలన-కనిష్ఠ ప్రభుత్వం’ అనే సిద్ధాంతంతో గత 11 ఏళ్లుగా అభివృద్ధి వేగాన్ని పునర్నిర్వచించామని చెప్పుకొచ్చారు.

రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బుజ్జగింపు విధానాలకు బదులు సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. జాతీయ భద్రత పరంగా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ నక్సలిజం చివరి దశలో ఉందని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని పునరుద్ధరించామని, ఇండియా ఇప్పుడు ఉగ్రవాదంపై అసాధారణ రీతిలో వ్యవహరిస్తోందని కొనియాడారు. ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు.




# బాలయ్య ఫ్యాన్స్‌కి పూనకాలు తెప్పిస్తున్న అఖండ-2 టీజర్


గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం అఖండ2. తొలి పార్ట్ సూపర్ హిట్ సాధించడంతో రెండో పార్ట్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. రేపు బాలయ్య బర్త్ డే సందర్భంగా టీజర్ విడుదలైంది. ఈ టీజర్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తుంది. బాలయ్య తనదైన శైలిలో డైలాగ్స్‌తో అదరగొట్టారు. 'నా శివుడి అనుమతి లేనిదే.. ఆ యముడు కన్నెత్తి చూడడు.. నువ్వు చూస్తావా..' అంటూ చెప్పిన డైలాగ్ చాలా బాగుంది. ఇక తమన్ ఎప్పటి మాదిరిగానే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో అదరగొట్టేశారు.. మొత్తంగా టీజర్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇక ఈ టీజర్‌తో చిత్రంపై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. డైరెక్టర్ బోయపాటి మార్క్ కనిపించేలా బాలయ్య 'అఖండ రుద్ర తాండవం' గూస్ బంప్స్ తెప్పిస్తోంది. 'శంభో' అంటూ హిమాలయాల బ్యాక్ గ్రౌండ్‌తో టీజర్ ప్రారంభం కాగా.. సింహం శివుడి రూపంలో ఉందా అన్నట్లుగా బాలయ్య ఎంట్రీ అదిరిపోయింది. గతంలో ఎప్పుడు కనిపించని విధంగా బాలయ్య కనిపించే సరికి ఫ్యాన్స్‌కి పిచ్చెక్కిపోతుంది. త్రిశూలం చేతబట్టి, ఒళ్లంతా విబూదితో జటాజూటధారియై.. ధర్మాన్ని కాపాడేందుకు సాక్షాత్తూ పరమశివుడే సింహం రూపంలో వస్తున్నాడా అన్నట్టుగా బాలయ్యని పవర్ ఫుల్ లుక్‌లో చూపించారు బోయపాటి. అభిమానుల అంచనాలని ఏమాత్రం తగ్గకుండా పవర్ ఫుల్ యాక్షన్‌తో గూస్ బంప్స్ తెప్పించేలా బాలయ్యను చూపించారు బోయపాటి. వేదం చదివిన శరభం యుద్ధానికి ఎదిగింది అంటూ సాగే డైలాగ్ మూవీపై హైప్ పెంచింది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాత రామ్ ఆచంట, గోపిచంద్ ఆచంట నిర్మిస్తున్నారు.ఈ సినిమాను నందమూరి తేజస్విని సమర్పించడం విశేషంగా మారింది. ఇక ఈ సినిమాలో సంయుక్త హీరోయిన్‌గా నటిస్తున్నారు. అయితే నట సింహం బాలయ్య బర్ డే సందర్భంగా విడుదలైన టీజర్ నెట్టింట హల్‌చల్ చేస్తుంది.

## పవన్ కళ్యాణ్ ఫ్రెండ్‌తో రామ్ చరణ్ మూవీ

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్‌గా, పవన్ కళ్యాణ్ సన్నిహితుడిగా త్రివిక్రమ్ తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరయ్యాడు. ముందుగా రచయితగా తన కెరియర్ ప్రారంభించిన త్రివిక్రమ్ ఆ తర్వాత దర్శకుడిగా మారి మంచి పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్‌లో త్రివిక్రమ్ ఒకరు. ఆయన తీసే సినిమాలపై అభిమానులలో భారీ అంచనాలు నెలకొని ఉంటాయి. ఆయన ఇప్పుడు అల్లు అర్జున్ తో ఒక సినిమా చేయాల్సి ఉండగా, దానికి కొద్ది రోజులు పాటు బ్రేక్ పడేలా కనిపిస్తుంది. ప్రస్తుతం బన్నీ అట్లీతో చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత త్రివిక్రమ్ –అట్లీ మూవీ సెట్స్‌పైకి వెళ్లనున్నట్టు తెలుస్తుంది. ఈ గ్యాప్‌లో హారిక హాసిని బ్యానర్ లో వెంకీ మామతో త్రివిక్రమ్ ఓ సినిమా ప్లాన్ చేసుకున్నారనే టాక్ వినిపిస్తుంది. ఇప్పుడు హఠాత్తుగా రామ్ చరణ్ ప్రాజెక్టు తెరమీదకొస్తోంది. వెంకటేష్ కన్నా ముందు మెగా పవర్ స్టార్ తోనే మాటల మాంత్రికుడు జత కట్టొచ్చనే ప్రచారం జోరుగా నడుస్తుండడంతో ఫ్యాన్స్ లో ఆనందం హద్దులు దాటింది. త్రివిక్రమ్– రామ్ చరణ్ ప్రాజెక్ట్ ఓ రేంజ్‌లో ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే పెద్ది అయ్యాక సుకుమార్ తో చేయాల్సిన సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులకు కనీసం ఏడాది సమయం పట్టేలా ఉంది. అందుకే చరణ్ ఖాళీగా ఉండటం ఇష్టం లేక త్రివిక్రమ్‌తో ప్రాజెక్ట్ ఓకే చేసినట్టు తెలుస్తుంది. బన్నీ మూవీ లేట్ అవుతున్న కారణంగా ఎవరితో చేయాలనే మీమాంసను త్రివిక్రమ్ లో గమనించిన పవన్ కళ్యాణ్ స్వయంగా సలహా ఇచ్చి మరీ చరణ్ దగ్గరికి పంపినట్టు సన్నిహిత వర్గాల సమాచారం.









## రాజమౌళి ఆఫర్‌ని రిజెక్ట్ చేసిన స్టార్ హీరో?

ఇప్పుడంతా పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తోంది. వివిధ భాషల్లోనూ హీరోలు తెలుగు సినిమాల్లో, మన దర్శకులతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే స్టార్ డైరెక్టర్స్ చాలామంది తమిళ, మలయాళ హీరోలని కీలక పాత్రల కోసం తీసుకుంటున్నారు. అయితే రాజమౌళి, మహేశ్ బాబుతో చేస్తున్న ప్రాజెక్ట్ కోసం ఓ స్టార్ హీరోని అడగ్గా నో చెప్పాడట. ఇంతకీ ఎవరతడు? ఏంటి సంగతి? 'ఆర్ఆర్ఆర్' తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని రాజమౌళి మహేశ్‌తో సినిమా చేస్తున్నాడు. కొన్ని నెలల క్రితం షూటింగ్ మొదలవగా రెండు షెడ్యూల్స్ పూర్తయ్యాయి. ఎస్ఎస్ఎంబీ 29 వర్కింగ్ టైటిల్‌తో దీన్ని తెరకెక్కిస్తున్నారు. సాధారణంగా మూవీ మొదలుపెట్టగానే ప్రెస్ మీట్ పెట్టే రాజమౌళి.. ఈసారి మాత్రం ఒక్క మాట చెప్పకుండా సైలెన్స్ మెంటైన్ చేస్తున్నాడు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఇందులో నటిస్తున్నారనే విషయం లీకైంది. కానీ రాజమౌళి అస్సలు రెస్పాండ్ కాలేదు. ఇప్పుడు కూడా సడన్‌గా తమిళ హీరో విక్రమ్.. రాజమౌళి ఇచ్చిన ఆఫర్ చేశాడంటూ కొన్ని రూమర్స్ వినిపిస్తున్నాయి. సినిమాలో విలన్ పాత్ర కోసం విక్రమ్‌ని సంప్రదించగా, తనకు ప్రతినాయకుడి రోల్స్ చేయడం ఇష్టం లేదని జక్కన్నతో ఇతడు చెప్పాడట. దీంతో మరో ఆప్షన్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్‌ని ఎంపిక చేశాడని అంటున్నారు. గతంలో ప్రభాస్ 'సలార్'లో పృథ్వీరాజ్ ప్రతినాయక ఛాయలున్న పాత్ర చేశాడు. ఇప్పుడు మహేశ్ బాబుకి విలన్‌గా చేస్తున్నాడనమాట. ఇదే సినిమాలో మాధవన్ కూడా కీలక పాత్ర చేయనున్నాడనే టాక్ రెండు మూడు రోజుల క్రితం వినిపించింది. త్వరలో మొదలయ్యే కొత్త షెడ్యూల్‌లో ఇతడు జాయిన్ అవుతాడని అంటున్నారు. మరి ఇందులో నిజానిజాలు ఏంటనేది తెలియాల్సి ఉంది. ఇకపోతే ఈ మూవీ 2027లో రిలీజ్ టార్గెట్‌గా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. అటవీ నేపథ్యంతో ప్రపంచాన్ని చుట్టేసే ఓ సాహసికుడి కథగా ఇది సిద్ధమవుతోంది.

## అమ్మవారి నేపథ్యంతో సినిమా.. ముఖ్య అతిథిగా అలీ

నూతన నటీనటులను పరిచయం చేస్తూ హెచ్.బి.జె క్రియేషన్స్, మదర్ అండ్ ఫాదర్ పిక్చర్స్ నిర్మిస్తున్న సినిమా 'చండీ దుర్గమా'. జయశ్రీ వెల్ది నిర్మాతగా, ఒలి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మైను ఖాన్ ఎండీ దర్శకత్వం వహిస్తున్నారు. చండీ దుర్గమా సినిమా పూజా కార్యక్రమాలతో సోమవారం (జూన్ 9న) హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ కమెడియన్ అలీ ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. చిట్టి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, రఘు కారుమంచి ముహూర్తపు సన్నివేశానికి దర్శకత్వం వహించారు. కమెడియన్ అలీ మాట్లాడుతూ.. అమ్మవారి కథతో వస్తున్న సినిమా కాబట్టి మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. డైరెక్టర్ మైను ఖాన్. ఎండీ. మాట్లాడుతూ.. ఈ రోజు మా చండీ దుర్గమా చిత్ర ప్రారంభోత్సవానికి వచ్చిన అలీ గారికి థాంక్స్. రఘు కారుమంచి, చిట్టి కూడా మాకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. ఈ మధ్య అమ్మవారి నేపథ్యంగా సినిమాలు రూపొందడం లేదు. సౌందర్య గారి అమ్మోరు, విజయశాంతి గారి చండీ సినిమా తర్వాత అమ్మవారి కథతో సినిమా రాలేదు. ఇప్పటి ట్రెండ్‌కు అనుగుణంగా, ఈ తరం ప్రేక్షకులకు నచ్చేలా డార్క్ థీమ్‌లో సరికొత్త



కాన్సెప్ట్ తో చండీ దుర్గమా చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ప్రస్తుతం థియేటర్స్ కు ప్రేక్షకులు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో థియేటర్స్‌కు ఆడియన్స్‌ను రప్పించేలా చండీ దుర్గమా సినిమా మేకింగ్‌ను డిజైన్ చేస్తున్నాం అన్నారు. నిర్మాత జయశ్రీ వెల్ది మాట్లాడుతూ.. తెలుగు ఆడియన్స్ అమ్మవారి నేపథ్యంగా వచ్చిన చిత్రాలను ఎంతో ఆదరించారు. మా సినిమాకు కూడా అలాంటి సక్సెస్ ఇస్తారని ఆశిస్తున్నాం అన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com